నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట: విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు కర్మన్‌ఘాట్, గ్రీన్ పార్క్, నిర్మలానగర్, హనుమాన్‌నగర్ కాలనీలు. మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 వరకు పద్మానగర్, కళ్యాణి మోటర్స్ ప్రాంతం, క్రాంతినగర్, శ్రీనిధి, జ్యోతినగర్, రాఘవేంద్రనగర్ కాలనీల్లో విద్యుత్ ఉండదన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను బుధవారం ఆయన అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, నాయకులు గోవింద చారి, మధుసూదన్, కాలనీవాసులు నర్సింహారావు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయనగర్ కాలనీలోని భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పనులను బుధవారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడూ.. డీపీఎస్ స్కూల్ పక్కనే ఉన్న పార్కులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సోమారెడ్డి, జానకిరామరావు, వెంకటేశ్వరావు, వెంకటరమణ, జంగారెడ్డి, తులసిరెడ్డి, నారాయణ రావు, రఘుపతి, హనుమాన్ పాల్గొన్నారు,

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, ప్రమీల, దీపక్, రమ్య కాంగ్రెస్‌లో చేరగా వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బుధవారం ఆయన వార్డు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కర్మన్‌ఘాట్‌కు చెందిన శరత్‌కు రూ.60వేలు, శాతవాహననగర్‌కు చెందిన రమేష్‌కు రూ.35వేలు, చింతలకుంటకు చెందిన లలిత్‌చౌదరికి రూ.22వేల చెక్కులు అందజేశామన్నారు.

నేడు ఉచిత రక్తదాన శిబిరం

మన్సూరాబాద్: తలసీమియా చిన్నారులను ఆదుకునేందుకు జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ సూర్యోదయకాలనీలోని జైభారత్ ప్రధాన కార్యాలయం ఖల్సాభవన్‌లో గురువారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఖదిజ్ఞానీ ఆజాద్ షేక్ 8వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఖదిజ్ఞానీ యోధ లోకనాథ్ పేర్కొన్నారు.

రెడ్ మ్యాన్‌హోల్.. బీ కేర్‌ఫుల్



లోతైన మ్యాన్‌హోళ్లపై ఎరుపు రంగు
- సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటుపై అధికారులు కసరత్తు
- వరదల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

చాదర్‌ఘాట్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వరద నీరు నిలుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. దీంతో వరద నీరు పారేందుకు పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల మూతలను ఇష్టానుసారంగా తెరుస్తున్నారు. ఇలా లోతైన మ్యాన్‌హోల్ మూతలు తెరవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. ఈ విషయమై అప్రమత్తమైన జలమండలి అధికారులు ముందస్తు జాగ్రత్తలతో వర్షాకాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగానే ఎక్కడైతే ప్రమాదకరంగా లోతైన మ్యాన్‌హోళ్లు ఉన్నాయో వాటిని తేలికగా ప్రజలు గుర్తించేందుకు వీలుగా మ్యాన్‌హోల్ మూతలపై రెడ్ పెయింట్(ఎరుపురంగు) వేస్తున్నారు. అలాంటి మ్యాన్‌హోళ్లను ఎట్టి పరిస్థితుల్లో తెరవ వద్దని సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

22 వాటర్ లాగింగ్ పాయింట్లు..

మలక్‌పేట డివిజన్-1 పరిధిలో ఎక్కువగా వరద నిలిచే ప్రాంతాలపై జీహెచ్ఎంసీ అధ్యయనం చేసి



సేఫ్టీగ్రిల్ నాణ్యతను పరిశీలిస్తున్న డీజీఎం హష్మత్‌అలీ

ఆ జాబితాను జలమండలి అధికారులకు పంపించింది. డివిజన్-1 పరిధిలో 22 వాటర్ లాగింగ్ పాయింట్ ఉన్నట్లుగా గుర్తించారు. వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్ అడుగు లోతు ఉంటే తక్కువగా ఉన్న వాటికి కూడా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేసి మూతలపై రెడ్ పెయింట్ వేస్తున్నారు. మూతలపై రెడ్ పెయింట్ వేసే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది.

సమస్య ఉంటే 55313ను సంప్రదించాలి..



వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్న మ్యాన్‌హోల్ల మూతలను ఎవరూ తెరవరాదు. ఎక్కడైనా వరద సమస్య తలెత్తితే 155313 కాల్ చేస్తే సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరిస్తారు. లోతైన మ్యాన్‌హోళ్లను గుర్తించేందుకు వాటి మూతలపై ఎరుపు రంగు వేస్తున్నాం.

–హష్మత్ అలీ, జలమండలి డీజీఎం మలక్‌పేట

872 లోతైన మ్యాన్‌హోళ్లు

జలమండలి మలక్‌పేట పరిధిలో ఓల్డ్‌మలక్‌పేట అక్బర్‌బాగ్, మూసారాంబాగ్ డివిజన్ల పరిధిలో 872 లోతైన మ్యాన్‌హోళ్లు ఉన్నట్లుగా గుర్తించారు. వీటి మూతలపై రెడ్ పెయింట్ వేస్తున్నారు. మ్యాన్‌హోల్ తెరిచినా అందులో పడకుండా ఉండేందుకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. మలక్‌పేట డివిజన్ పరిధిలో మొత్తం 22000 మ్యాన్‌హోళ్లు ఉండగా అందులో 872 లోతైన మ్యాన్‌హోళ్లుగా గుర్తించారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసిన వైఎస్సార్



చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న శ్యామల, వెంకటరాంరెడ్డి

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధులు శ్యామల, వెంకట్‌రాంరెడ్డి

వనస్థలిపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ (ఏపీ) అధికార ప్రతినిధులు యాంకర్ శ్యామల, వెంకటరాం రెడ్డి అన్నారు. .వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి వనస్థలిపురం చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఔటర్ రింగ్ రోడ్డు, పింఛన్ పెంపు వంటి వివిధ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయారన్నారు. వైఎస్సార్ అభిమానులు గంగాధర్‌రెడ్డి, సుజిత్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, పోల్‌రెడ్డి, సైదిరెడ్డి, సునీల్‌రెడ్డి, సుమంత్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి శ్రీ నిలయం పూర్వ అధ్యక్షులు భరత్, సొసైటీ ఉపాధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, శంకర్, రఘునందన్, శ్రీనివాస్‌రావు, అలివేలు మంగ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ

నాగోలు: అభివృద్ధి పనులల్లో నాణ్యాత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. బండ్లగూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడి నుంచి రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, శ్యామ్‌కుమార్, అరుణ, యాదయ్య, జగతయ్య, ప్రసాద్, నాగేష్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై హైడ్రా పరిశీలన



లింక్‌రోడ్డు కొలతలు తీసుకుంటున్న అధికారులు

మన్సూరాబాద్: వివేకానందనగర్ కాలనీలోని రోడ్ నెంబర్-1,2కు అనుసంధానంగా ఉన్న లింక్‌రోడ్డు ఆక్రమణకు గురైందని కాలనీవాసల ఫిర్యాదు మేరకు బుధవారం హైడ్రా అధికారులు సదరు స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు కొలతలు చేసి రోడ్డు ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురి ఇళ్ల నిర్మాణ యజమానులను రెండ్రోజుల్లో ఇంటి డాక్యుమెంట్లను కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. రోడ్డును ఆక్రమణను ఎదుర్కొంటున్న వ్యక్తితో పాటు మరో ముగ్గురు 10 ఫీట్ల మేర రోడ్డును ఆక్రమించారని కాలనీవాసులు హైడ్రా అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ఆధారాలను అన్నింటికి పరిశీలించి కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎసీఎఫ్ఎం బాచిరెడ్డి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నాగోలు: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ తెలిపారు. వనస్థలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్‌బీనగర్‌లోని చిల్డ్రన్ ట్రాఫిక్ పార్క్‌ను సందర్శించగా వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ, సురక్షిత ప్రయాణం, బైక్ రైడర్లు హెల్మెట్లు, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు అమర్‌వర్ధన్‌రెడ్డి,



అవగాహన కల్పిస్తున్న టీటీఐ సిబ్బంది

అల్లూరయ్య, రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక



చెక్కులు అందజేస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్: బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సైదాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి ఆలయాల కమిటీ సభ్యులకు దేవాదాయ శాఖ మంజూరు చేసిన బోనాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులను ఆలయాల ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని కోరారు.

ఉత్సాహంగా గోరింటాకు వేడుకలు



గోరింటాకు వేడుకల్లో మహిళలు

నాగోలు: గోరింటాకు అంటే మహిళలు ఎంతో ఇష్టమని బీజేపీ మహిళా మోర్చా నాగోలు డివిజన్ జనరల్ సెక్రెటరీ సరస్వతి అన్నారు. బుధవారం నాగోలు డివిజన్ బండ్లగూడలో సరస్వతి ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, సత్యవాణి, కనకదుర్గ, జ్యోతి, అమల, ఫణి, లక్ష్మీ, కనకదుర్గ పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి ఆలయం ముస్తాబు



విద్యుత్ దీపాల మధ్య సాయిబాబా ఆలయం

చైతన్యపురి: గురుపౌర్ణమి మహోత్సవానికి దల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం ప్రత్యేక అలంకరణతో ముస్తాబైంది. ఆలయం వీధి, ప్రాంగణంలో రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. బాబా దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. గురువారం సుమారు 60 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అందుకోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు.

కుట్టుమిషన్లు, తోపుడు బండ్ల అందజేత



కుట్టు మిషన్లు అందజేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) హైదరాబాద్ ఆత్రేయ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌కేపురం డివిజన్ హరిపురికాలనీలో కుట్టు మిషన్లు, కూరగాయాల బండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ జాతీయ అధ్యక్షులు అంకుర్ ఝున్ ఝున్ వాలా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చతుర్వేది మాట్లాడుతూ.. జేసీఐ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం వారికి చేయూతనిచ్చేందుకు హరిపురికాలనీలో జేసీఐ హైదరాబాద్ ఆత్రేయ ముందుకు వచ్చి 19 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి మిషన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ సభ్యులు అక్షయ్ సాధు, సందీప్, రోహన్, కిరణ్, బొగ్గరపు వరణ్, హరిపురి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి

చాదర్‌ఘాట్: ఏఐసీసీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు వికలాంగులకు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని వికలాంగుల సంఘాల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్గొండ శ్రీను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన గాంధీభవన్‌లో రాష్ట్ర మంత్రి వివేక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ అంశం అమలవుతుందన్నారు. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాలు గల మొత్తం 20 లక్షల మంది దివ్యాంగుల జనాభా కోటికి పైగా జనాభాను ప్రభావితం చేసే ఆవశ్యకత ఉందన్నారు. త్వరలో ఈ విషయమై కేబినెట్ ఆమోదం



మంత్రి వివేక్‌కు వినతిపత్రం ఇస్తున్న నల్గొండ శ్రీను

, చట్ట సవరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు



జీఎస్ఐ ప్రధాన గేటు వద్ద ధర్నా చేస్తున్న అసోసియేషన్ నేతలు

ఎల్‌బీనగర్: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, సీఐటీయూ ఎల్‌బీనగర్ జోన్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు వరకు కార్మిక సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతన చట్టాలను అమలు చేయాలని, జీవో 282ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. సమ్మెలో రవీందర్, యాదయ్య, రామస్వామి,రాధా,గంగమ్మ, శ్రీనివాస్,యాదయ్య, సుకన్యకుమారి, సరళ,ఎల్లమ్మ సరోజ, చంద్రకళ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిపించని బంద్ ప్రభావం..

నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తు కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె ఎల్‌బీనగర్‌జోనల్ పరిధిలో అంతగా ప్రభావం చూపలేదు. కార్మిక సంఘాల నాయకులు ఎల్‌బీనగర్‌లో పలుప్రాంతాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. బ్యాంకులు, బస్సులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా కొనసాగాయి. మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెకు మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కార్మికులు గ్రూపు సమావేశం నిర్వహించి విధులను బహిష్కరించి కార్మిక చట్టాలను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మద్దిలేటి, సుధాకర్, యాదమ్మ,శ్రీకాంత్, లక్ష్మమ్మ, అండాలు, శ్రీరాములు, దయాకర్, లక్ష్మీ, పద్మమ్మ పాల్గొన్నారు.

జీఎస్ఐఈఏ ఆధ్వర్యంలో..

మన్సూరాబాద్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ (జీఎస్ఐఈఏ) ఆధ్వర్యంలో జీఎస్ఐ ఉద్యోగులు జీఎస్ఐ ప్రధాన కార్యాలయం (సౌతరన్ రిజియన్) ప్రధాన గేటు ఎదుట నిరసన తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబ, చైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. 8వ పే కమిషన్, పాత పెన్షన్ విధానాన్ని, అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రసూల్‌ఖాన్, భవానీ, అశోక్‌చారి, మాధవరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధుల టోకరా కేసులో మరో ఇద్దరి అరెస్టు

మలక్‌పేట: అనాథ శరణాలయాలకు సీఎస్ఆర్ నిధుల పేరిట టోకరా వేసిన ముఠా సభ్యుల్లో బుధవారం మరో ఇద్దరిని మలక్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ అబ్దుల్, షాహబాజ్‌ను విచారించిన అనంతరం కోర్టు ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. ముఠాలో మొత్తం 15 మంది ఉండగా, మంగళవారం తొమ్మిది మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీంతో 11 మందిని అరెస్టు కాగా.. ప్రధాన సూత్రధారి సమీర్‌తో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. వారు దొరికితే మిగిలిన రూ. 43.06 లక్షలు రికవరీ అయ్యే అవకాశం ఉంది.

వాహనాల తనిఖీ

చైతన్యపురి: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్‌నగర్, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడి నేరాల నియంత్రణకు తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు. టమాటా రూ.31, వంకాయ రూ.28, బెండ రూ.55, పచ్చిమిర్చి రూ.60, కాకరకాయ రూ.48, బీరకాయ రూ.48, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.41, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, చామగడ్డ రూ.28, మునగ రూ.55, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.26, కీర రూ.40, బీన్స్ రూ.85, క్యాప్సికమ్ రూ.70. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

హస్తినాపురం: పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఓ వైపు చెట్లను పెంచుతుంటే మరోవైపు కొందరు ఏపుగా పెరిగిన చెట్లను నరికివేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ సోషియోకల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిటీ సెక్రటరీ సన్నీ హెరాక్లియస్ డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ రహదారికి ఆనుకుని ఉన్న కాలనీలలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు సన్నీ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT SECUNDERABAD: OS NO.142/ 2023

Between:
State Bank of India
SME Centre Secunderabad, 1st Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s Devi Womens World and another ...Defendants

To
1. M/s Devi Womens World, Rep. By its Prop. Jyothi
2. Ms. Jyothi
Above 1 and 2 are R/o. 6-4-490, TV Colony, Near Hanuman Temple, Vanasthalipuram, Hyderabad-70

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of Rs.8,53,656-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 18-09-2025 at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
Ms. D.K Lakshmi Kumari,
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చంపాపేట: విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు కర్మన్‌ఘాట్, గ్రీన్ పార్క్, నిర్మలానగర్, హనుమాన్‌నగర్ కాలనీలు. మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 వరకు పద్మానగర్, కళ్యాణి మోటర్స్ ప్రాంతం, క్రాంతినగర్, శ్రీనిధి, జ్యోతినగర్, రాఘవేంద్రనగర్ కాలనీల్లో విద్యుత్ ఉండదన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను బుధవారం ఆయన అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేష్, నాయకులు గోవింద చారి, మధుసూదన్, కాలనీవాసులు నర్సింహారావు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయనగర్ కాలనీలోని భూగర్భ డ్రైనేజీ, ఓపెన్ జిమ్ పనులను బుధవారం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీపీఎస్ స్కూల్ పక్కనే ఉన్న పార్కులో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సోమారెడ్డి, జానకిరామరావు, వెంకటేశ్వరావు, వెంకటరమణ, జంగారెడ్డి, తులసిరెడ్డి, నారాయణరావు, రఘుపతి, హనుమాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్ కుమార్, గౌరీ, ప్రమీల, దీపక్, రమ్య కాంగ్రెస్‌లో చేరగా వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బుధవారం ఆయన వార్డు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కర్మన్‌ఘాట్‌కు చెందిన శరత్‌కు రూ.60వేలు, శాతవాహననగర్‌కు చెందిన రమేష్‌కు రూ.35వేలు, చింతలకుంటకు చెందిన లలిత్‌చౌదరీకి రూ.22వేల చెక్కులు అందజేశామన్నారు.

నేడు ఉచిత రక్తదాన శిబిరం

మన్సూరాబాద్: తలసీమియా చిన్నారులను ఆదుకునేందుకు జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ సూర్యోదయకాలనీలోని జైభారత్ ప్రధాన కార్యాలయం ఖల్సాభవన్‌లో గురువారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఖదిజ్జాసీ ఆజాద్ షేక్ 8వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఖదిజ్జాసీ యోధ లోకనాథ్ పేర్కొన్నారు.

రెడ్ మ్యాన్‌హోల్.. బీ కేర్‌ఫుల్



లోతైన మ్యాన్‌హోళ్లపై ఎరుపు రంగు
- సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటుపై అధికారులు కసరత్తు
- వరదల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

చాదర్‌ఘాట్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై వరద నీరు నిలుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. దీంతో వరద నీరు పారేందుకు పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల మూతలను ఇష్టానుసారంగా తెరుస్తున్నారు. ఇలా లోతైన మ్యాన్‌హోల్ మూతలు తెరవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుంది. ఈ విషయమై అప్రమత్తమైన జలమండలి అధికారులు ముందస్తు జాగ్రత్తలతో వర్షాకాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగానే ఎక్కడైతే ప్రమాదకరంగా లోతైన మ్యాన్‌హోళ్లు ఉన్నాయో వాటిని తేలికగా ప్రజలు గుర్తించేందుకు వీలుగా మ్యాన్‌హోల్ మూతలపై రెడ్ పెయింట్(ఎరుపురంగు) వేస్తున్నారు. అలాంటి మ్యాన్‌హోళ్లను ఎట్టి పరిస్థితుల్లో తెరవ వద్దని సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

22 వాటర్ లాగింగ్ పాయింట్లు..

మలక్‌పేట డివిజన్-1 పరిధిలో ఎక్కువగా వరద నిలిచే ప్రాంతాలపై జీహెచ్‌ఎంసీ అధ్యయనం చేసి ఆ జాబితాను జలమండలి అధికారులకు పంపించింది. డివిజన్-1 పరిధిలో 22 వాటర్ లాగింగ్ పాయింట్ ఉన్నట్లుగా గుర్తించారు. వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్ అడుగు లోతు ఉంటే తక్కువగా ఉన్న వాటికి కూడా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేసి మూతలపై రెడ్ పెయింట్ వేస్తున్నారు. మూతలపై రెడ్ పెయింట్ వేసే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుంది.



సేఫ్టీగ్రిల్ నాణ్యతను పరిశీలిస్తున్న డీజీఎం హస్మత్‌అలీ

సమస్య ఉంటే 55313ను సంప్రదించాలి..



వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్న మ్యాన్‌హోళ్ల మూతలను ఎవరూ తెరవరాదు. ఎక్కడైనా వరద సమస్య తలెత్తితే 155313 కాల్ చేస్తే సిబ్బంది వచ్చి సమస్యను పరిష్కరిస్తారు. లోతైన మ్యాన్‌హోళ్లను గుర్తించేందుకు వాటి మూతలపై ఎరుపు రంగు వేస్తున్నాం.

–హస్మత్ అలీ, జలమండలి డీజీఎం మలక్‌పేట

872 లోతైన మ్యాన్‌హోళ్లు

జలమండలి మలక్‌పేట పరిధిలో ఓల్డ్‌మలక్‌పేట అక్బర్‌బాగ్, మూసారాంబాగ్ డివిజన్ల పరిధిలో 872 లోతైన మ్యాన్‌హోళ్లు ఉన్నట్లుగా గుర్తించారు. వీటి మూతలపై రెడ్ పెయింట్ వేస్తున్నారు. మ్యాన్‌హోల్ తెరిచినా అందులో పడకుండా ఉండేందుకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. మలక్‌పేట డివిజన్ పరిధిలో మొత్తం 22000 మ్యాన్‌హోళ్లు ఉండగా అందులో 872 లోతైన మ్యాన్‌హోళ్లుగా గుర్తించారు.

రోడ్డు ఆక్రమణపై హైడ్రా పరిశీలన



లింక్‌రోడ్డు కొలతలు తీసుకుంటున్న అధికారులు

మన్సూరాబాద్: వివేకానందనగర్ కాలనీలోని రోడ్ నెంబర్-1,2కు అనుసంధానంగా ఉన్న లింక్‌రోడ్డు ఆక్రమణకు గురైందని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు బుధవారం హైడ్రా అధికారులు సదరు స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు కొలతలు చేసి రోడ్డు ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురి ఇళ్ల నిర్మాణ యజమానులను రెండ్రోజుల్లో ఇంటి డాక్యుమెంట్లను కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. రోడ్డును ఆక్రమణను ఎదుర్కొంటున్న వ్యక్తితో పాటు మరో ముగ్గురు 10 ఫీట్ల మేర రోడ్డును ఆక్రమించారని కాలనీవాసులు హైడ్రా అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ఆధారాలను అన్నింటికి పరిశీలించి కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హైడ్రా ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎసీఎఫ్‌ఎం బాచిరెడ్డి తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నాగోలు: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ తెలిపారు. వనస్థలిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్‌బీనగర్‌లోని చిల్డ్రన్ ట్రాఫిక్ పార్క్‌ను సందర్శించగా వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ, సురక్షిత ప్రయాణం, బైక్ రైడర్లు హెల్మెట్లు, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు అమర్‌వర్ధన్‌రెడ్డి, అల్లూరయ్య, రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న టీటీఐ సిబ్బంది

బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక



చెక్కులు అందజేస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్: బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సైదాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి ఆలయాల కమిటీ సభ్యులకు దేవాదాయ శాఖ మంజూరు చేసిన బోనాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులను ఆలయాల ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని కోరారు.

ఉత్సాహంగా గోరింటాకు వేడుకలు



గోరింటాకు వేడుకల్లో మహిళలు

నాగోలు: గోరింటాకు అంటే మహిళలు ఎంతో ఇష్టమని బీజేపీ మహిళా మోర్చా నాగోలు డివిజన్ జనరల్ సెక్రెటరీ సరస్వతి అన్నారు. బుధవారం నాగోలు డివిజన్ బండ్లగూడలో సరస్వతి ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, సత్యవాణి, కనకదుర్గ, జ్యోతి, అమల, ఫణి, లక్ష్మీ, కనకదుర్గ పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి ఆలయం ముస్తాబు



విద్యుత్ దీపాల మధ్య సాయిబాబా ఆలయం

చైతన్యపురి: గురుపౌర్ణమి మహోత్సవానికి దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం ప్రత్యేక అలంకరణతో ముస్తాబైంది. ఆలయం వీధి, ప్రాంగణంలో రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. బాబా దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. గురువారం సుమారు 60 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అందుకోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు



జీఎస్ఐ ప్రధాన గేటు వద్ద ధర్నా చేస్తున్న అసోసియేషన్ నేతలు

ఎల్‌బీనగర్: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, సీఐటీయూ ఎల్‌బీనగర్ జోన్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు వరకు కార్మిక సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతన చట్టాలను అమలు చేయాలని, జీవో 282ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. సమ్మెలో రవీందర్, యాదయ్య, రామస్వామి,రాధా,గంగమ్మ, శ్రీనివాస్,యాదయ్య, సుకన్యకుమారి, సరళ,ఎల్లమ్మ సరోజ, చంద్రకళ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిపించని బంద్ ప్రభావం..

నూతన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తు కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మె ఎల్‌బీనగర్‌జోనల్ పరిధిలో అంతగా ప్రభావం చూపలేదు. కార్మిక సంఘాల నాయకులు ఎల్‌బీనగర్‌లో పలుప్రాంతాల్లో నిరసన ర్యాలీలు చేపట్టారు. బ్యాంకులు, బస్సులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా కొనసాగాయి. మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెకు మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కార్మికులు గ్రూపు సమావేశం నిర్వహించి విధులను బహిష్కరించి కార్మిక చట్టాలను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మద్దిలేటి, సుధాకర్, యాదమ్మ,శ్రీకాంత్, లక్ష్మమ్మ, అండాలు, శ్రీరాములు, దయాకర్, లక్ష్మీ, పద్మమ్మ పాల్గొన్నారు.

జీఎస్‌ఐఈఏ ఆధ్వర్యంలో..

మన్సూరాబాద్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ (జీఎస్‌ఐఈఏ) ఆధ్వర్యంలో జీఎస్ఐ ఉద్యోగులు జీఎస్ఐ ప్రధాన కార్యాలయం (సౌతరన్ రీజియన్) ప్రధాన గేటు ఎదుట నిరసన తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబ, చైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. 8వ పే కమిషన్, పాత పెన్షన్ విధానాన్ని, అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రసూల్‌ఖాన్, భవానీ, అశోక్‌చారి, మాధవరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసిన వైఎస్సార్



చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న శ్యామల, వెంకట్‌రాంరెడ్డి

వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధులు శ్యామల, వెంకట్‌రాంరెడ్డి

వనస్థలిపురం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ (ఏపీ) అధికార ప్రతినిధులు యాంకర్ శ్యామల, వెంకటరాంరెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి వనస్థలిపురం చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఔటర్ రింగ్ రోడ్డు, పింఛన్ పెంపు వంటి వివిధ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయారన్నారు. వైఎస్సార్ అభిమానులు గంగాధర్‌రెడ్డి, సుజిత్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, పోల్‌రెడ్డి, సైదిరెడ్డి, సునీల్‌రెడ్డి, సుమంత్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి శ్రీ నిలయం పూర్వ అధ్యక్షులు భరత్, సొసైటీ ఉపాధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, శంకర్, రఘునందన్, శ్రీనివాస్‌రావు, అలివేలు మంగ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

నాగోలు: అభివృద్ధి పనులల్లో నాణ్యాత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. బండ్లగూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడి నుంచి రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, శ్యామ్‌కుమార్, అరుణ, యాదయ్య, జగతయ్య, ప్రసాద్, నాగేష్ పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ

కుట్టుమిషన్లు, తోపుడు బండ్ల అందజేత



కుట్టు మిషన్లు అందజేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) హైదరాబాద్ ఆత్రేయ ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌కేపురం డివిజన్ హరిపురికాలనీలో కుట్టు మిషన్లు, కూరగాయాల బండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ జాతీయ అధ్యక్షులు అంకుర్ ఝున్ ఝున్ వాలా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చతుర్వేది మాట్లాడుతూ.. జేసీఐ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో తన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం వారికి చేయూతనిచ్చేందుకు హరిపురికాలనీలో జేసీఐ హైదరాబాద్ ఆత్రేయ ముందుకు వచ్చి 19 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి మిషన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఐ సభ్యులు అక్షయ్ సాధు, సందీప్, రోహన్, కిరణ్, బొగ్గరపు వరణ్, హరిపురి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి

చాదర్‌ఘాట్: ఏఐసీసీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు వికలాంగులకు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని వికలాంగుల సంఘాల నెట్‌వర్క్ అధక్షుడు నల్గొండ శ్రీను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన గాంధీభవన్‌లో రాష్ట్ర మంత్రి వివేక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ అంశం అమలవుతుందన్నారు. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాలు గల మొత్తం 20 లక్షల మంది దివ్యాంగుల జనాభా కోటికి పైగా జనాభాను ప్రభావితం చేసే ఆవశ్యకత ఉందన్నారు. త్వరలో ఈ విషయమై కేబినెట్ ఆమోదం, చట్ట సవరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.



మంత్రి వివేక్‌కు వినతిపత్రం ఇస్తున్న నల్గొండ శ్రీను

సీఎస్ఆర్ నిధుల టోకరా కేసులో మరో ఇద్దరి అరెస్టు

మలక్‌పేట: అనాథ శరణాలయాలకు సీఎస్ఆర్ నిధుల పేరిట టోకరా వేసిన ముఠా సభ్యుల్లో బుధవారం మరో ఇద్దరిని మలక్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ అబ్దుల్, షాహబాజ్‌ను విచారించిన అనంతరం కోర్టు ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. ముఠాలో మొత్తం 15 మంది ఉండగా, మంగళవారం తొమ్మిది మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దీంతో 11 మందిని అరెస్టు కాగా.. ప్రధాన సూత్రధారి సమీర్‌తో పాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. వారు దొరికితే మిగిలిన రూ. 43.06 లక్షలు రికవరీ అయ్యే అవకాశం ఉంది.

వాహనాల తనిఖీ

చైతన్యపురి: సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్‌నగర్, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడి నేరాల నియంత్రణకు తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు. టమాటా రూ.31, వంకాయ రూ.28, బెండ రూ.55, పచ్చిమిర్చి రూ.60, కాకరకాయ రూ.48, బీరకాయ రూ.48, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.41, దొండ రూ.45, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.65, చామగడ్డ రూ.28, మునగ రూ.55, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.26, కీర రూ.40, బీన్స్ రూ.85, క్యాప్సికమ్ రూ.70. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

హస్తినాపురం: పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఓ వెపు చెట్లను పెంచుతుంటే మరోవైపు కొందరు ఏపుగా పెరిగిన చెట్లను నరికివేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ సోషియోకల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిటీ సెక్రటరీ సన్నీ హెరాక్లియస్ డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ రహదారికి ఆనుకుని ఉన్న కాలనీలలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు సన్నీ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT SECUNDERABAD: OS NO.142/ 2023

Between:
State Bank of India
SME Centre Secunderabad, 1st Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s Devi Womens World and another ...Defendants

To
1. M/s Devi Womens World, Rep. By its Prop. Jyothi
2. Ms. Jyothi
Above 1 and 2 are R/o. 6-4-490, TV Colony, Near Hanuman Temple, Vanasthalipuram, Hyderabad-70

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of Rs.8,53,656-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 16-09-2025 at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
Ms. D.K Lakshmi Kumari,
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad.